VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 79
పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
గురువారం 31 జూలై 2025

## జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతం..

- 'నైసార్' ఉప గ్రహాన్ని నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టిన షార్
- జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగాన్ని కుటుంబ సభ్యులతో వీక్షించిన జిల్లా కలెక్టర్








- 4లో

**శ్రీహరికోట,కలంకౌంటర్ :** ఇస్రో భారత అంతరిక్షంలో మరో మైలురాయిని చేరుకుంది. శ్రీహరికోటలోని షార్ నుంచి చేసిన 102 వ ప్రయోగం విజయవంతం అయ్యింది. సాయంత్రం 5.40 నిమిషాలకు జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ 'నైసార్' ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగం



## పెట్టుబడులతో రండి...అవకాశాలు అందుకోండి

- రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా వివరించిన సీఎం
- ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం
- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామిక వేత్తలు
- సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు





**సింగపూర్,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్..** మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-%వాీదీజ% మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

**ఎంఎస్ఎంఈలు... ఏపీఐఐసీ... జాయింట్ వెంచర్లు..** పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## ఆగస్టు 1న సీఎం చేతుల మీదుగా గండికోట పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన

- నవంబర్ 14, 15వ తేదీన వైజాగ్ లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి/ నిడదవోలు,కలంకౌంటర్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో సాస్కి పథకం క్రింద వైఎస్సార్ కడప జిల్లాలో రూ. 78 కోట్లతో చేపట్టనున్న ప్రతిష్టాత్మక గండికోట పర్యాటక ప్రాజెక్టుకు ఆగస్టు 1న సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరుగనుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలులో మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ జమ్మలమడుగులో ఇంటింటికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం మధ్యాహ్నం గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ఆగస్టు 2,3 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తద్వారా అక్కడున్న ఔత్సాహికపెట్టుబడిదారులను, పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించి పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అంతేగాక నవంబర్ 14, 15వ తేదీన వైజాగ్ లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం కమిటీకి ఛైర్మన్ గా మంత్రి లోకేష్, ఇతర సభ్యుల్లో తాను ఒకడినని తెలిపారు. తద్వారా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించనున్నామన్నారు. ఈ నేపథ్యంలో టూరిజం సెక్టార్ లో కొత్త పెట్టుబడులు తీసుకురావడానికి పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ఉపకరిస్తుందన్నారు. ఏపీలో గతంలో సీఎం చంద్రబాబునాయుడు హయాంలో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ప్రతి ఏటా జరిగేదని గుర్తుచేశారు. వైజాగ్ లో జరిగిన అనేక సమ్మిట్ లలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సీఎం చంద్రబాబునాయుడు సహకారహస్తాన్ని అందుకొని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. గడిచిన ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఏనాడు కూడా పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధానాన్ని అవలంభించలేదన్నారు. పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామన్న ఆలోచన చేయలేదన్నారు. ఏదో మొక్కుబడిగా ఒకసారి సమావేశం నిర్వహించి మమ అనిపించారని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మళ్లీ పార్ట్ నర్ షిప్ సమ్మిట్ లపై దృష్టి పెట్టారని ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తాయని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## డ్రైనేజీ కాలువల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి,కలంకౌంటర్ :** డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 31 వ వార్డులోని బొమ్మగుంట తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపిస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టి, దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మగుంటలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టి, త్రాగునీరు సరైన సమయంలో పంపిణీ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట 31వ వార్డు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డిసిపి ఖాన్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## సౌత్ కొరియా ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ సిల్వర్ విజేతగా శివకోటి క్షేత్ర



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** సౌత్ కొరియాలో ఈనెల 21వ తేదీ నుంచి జరుగుతున్న 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో విశాఖ క్రీడాకారిని సిల్వర్ మెడల్ సాధించారు. నగరానికి చెందిన శివకోటి క్షేత్ర.. డి దినేష్ కలిసి ఫెయిర్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్నారు. సిల్వర్ మెడల్ సాధించారు. శివకోటి క్షేత్ర గతంలో చైనాలో జరిగిన 19వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించారు. తాజాగా సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు శివకోటి క్షేత్ర తండ్రి డాక్టర్ ఎస్ మురళీకృష్ణ విశాఖలో ప్రముఖ హోమియో వైద్యులు. ఇప్పటివరకు క్షేత్ర 15 జాతీయ మెడల్స్ తో సహా 49 మెడల్స్ సాధించారు. విశాఖలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న క్షేత్ర గత కొంతకాలంగా శివాజీ పార్క్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కోచ్ పి సత్యనారాయణ కే చిట్టిబాబుల పర్యవేక్షణలో స్కేటింగ్ శిక్షణ పొందుతున్నారు.

## బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు





**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం టౌన్ స్థానిక వైయస్సార్సీపీ కార్యాలయం నందు తర్లుపాడు మండలానికి సంబంధించిన "బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ" కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి తెలియజేయాలి అని చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ కార్యక్రమన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి అని కోరిన మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జన సమీకరణ చేసినా, పోలీసు వారి ఆంక్షలు ఉల్లంఘించినా వారిపై చర్యలు కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు



**కందుకూరు, కలంకౌంటర్ :** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు పోలీస్ వారు విధించిన ఆంక్షలను, ఉల్లంఘించిన వారి పై చర్యలు తప్పవని , కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు అన్నారు.నేడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా కందుకూరు సర్కిల్ ప్రాంతంలోని కందుకూరు మండలం, ఉలవపాడు మండలం లోని ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పోలీస్ వారి హెచ్చరిక చేశారు. ప్రజలు గుంపులు గుంపులుగా వెళ్ళటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం, వివాదాస్పద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసినా, పర్యటనకు జన సమీకరణ చేసి ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా జనాన్ని తరలించటం చేసినా అలాగే ప్రజలు ర్యాలీగా నెల్లూరుకి బయలుదేరిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సి ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

## "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి , స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు







**అనంతపురం,కలంకౌంటర్ :** మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ చాపిరి గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఆదరణకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. దేశంలో ఎక్కడా లేని విధంగా చరిత్రగా 164 సీట్లు ఇచ్చి మమ్మల్ని ఆదరించిన మీ అందరికీ ధన్యవాదాలు. విజయం మా బాధ్యతను ఎంతగానో పెంచాయి. గత ప్రభుత్వంలో గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పుకుంటున్నారు. కానీ మీరు గమనిస్తే ... అధికారంలోకి వచ్చాక పెన్షన్ ని నాలుగు వేలకు పెంచి ఏడాది కాలంలో ఒక్కొక్కరికి 48 వేల రూపాయలు అందజేశాము. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఉన్న అందరూ చదువు కుంటున్న పిల్లలకు 15 వేలు రూపాయలు జమ చేశాం. ఆగస్టు 15న మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు అందజేసేందుకు చర్యలు చేపట్టాం. హెచ్.ఎల్.సి 2400 క్యూసెక్కుల నీరు ప్రవహించలసి ఉంటే 35 కోట్ల రూపాయల ఖర్చు చేసి మరమ్మతులు చేపట్టి 2,000 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాం.. దీనిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. హంద్రీనీవా సృజల స్రవంతికి 3,800 కోట్ల ఖర్చుతో కాలువ వెడల్పు చేసి నీరు అందేలా చర్యలు చేపట్టడం జరిగింది. గత ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఖర్చు పెట్టలేదు. బిటిపి కాలువ పనులు పునఃప్రారంభోత్సవం చేసి ఎమ్మెల్యే సొంత నిధులతో పనులు చేపట్టారు. ఎగువ పెన్నా గేట్ల మరమ్మతులు చేశాం. పవన విద్యుత్, సౌర విద్యుత్ ను ప్రోత్సహించే విధంగా పలు రాయితీలు అందిస్తూ.. సీమలో పరిశ్రమలు, సోలార్, విండ్ మిల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మన చంద్రబాబు నాయుడు, లోకేష్ నిరంతరం శ్రమిస్తూ భరోసా కల్పించి, నూతన పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నాం. తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి ఎంతో వెనుకబడి పోయింది. ప్రభుత్వాన్ని గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు రాళ్ళగుట్టపై ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి చర్యల కొరకు మంత్రి గారికి కోరడమైనది. చాపిరి గ్రామానికి దగ్గరలోని చెరువులో మొదట నీరు రావాల్సి ఉంది. గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదు. గత ఆరు నెలలుగా నేను ఈ అంశాన్ని స్టడీ చేసి చెరువుకు నీరు వచ్చేలా చర్యలు చేపడతాం. భూసేకరణలు రైతులు సహకరించాలి. ఎస్సీ కాలనీ లో డ్రైనేజీ సమస్య పై పరిష్కార చర్యలు తీసుకుంటాం. మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లాం మన రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలోని అందరూ చదువుకుంటున్న పిల్లలకు నిబంధనల మేరకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేసాం... ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి అయిన నేపథ్యంలో మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు వారి నియోజక వర్గంలో గడప గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన అందిస్తున్న అంశాలు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతోందని అన్నారు.

## దళిత హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నాం

- **కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ఎస్సీ కమిషన్ చైర్మన్**



**విజయవాడ,కలంకౌంటర్ :** దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్ గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అప్లై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు వస్తున్నాయన్నారు.

## ఏపీ హజ్ యాత్రికుల కోసంలివిజయవాడలిలో ఎంబార్కేషన్ కేంద్రం ఏర్పాటు

- **హజ్ యాత్రికులకు రూ. లక్ష రాష్ట్ర ప్రభుత్వ సహకారం**
- **రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర –2026 వెళ్లే యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ఈ మేరకు బుధవారం అమరావతి లో మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ల దృష్టికి ఏపీ హజ్ యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటు అవసరం,ఆవశ్యకతను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వినతిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా హజ్ యాత్రికుల కోసం 17 ఎంబార్కేషన్ కేంద్రాలు ఉన్నాయని, అదనంగా విజయవాడలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు తదితర ఎంబార్కేషన్ కేంద్రాల నుండి హజ్ కు వెళ్లడం జరుగుతోందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా అక్కడికి వెళ్ళి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. మన రాష్ట్ర యాత్రికులు విజయవాడను ఎన్నుకుంటే మన ప్రభుత్వం వసతులు, సేవల ఏర్పాట్లు మరింత చక్కగా చేయడానికి వీలవుతుందని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లే ప్రయాణికులకు విమాన చార్జీల అదనపు భారం రూ.68,000 దాకా పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని విజయవాడ కేంద్రం నుంచి వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష మొత్తాన్ని రాయితీగా అందిస్తుందని తెలిపారు. హజ్ –2026 కు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్రం నుంచి వెళ్లే యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లేందుకు మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని, చక్కని వసతులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. లక్ష రాయితీ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

## బాలికల పాఠశాలలో అక్రమ రవాణా పై అవగాహన సదస్సు



**కందుకూరు,కలంకౌంటర్ :** నెల్లూరు జిల్లా కందుకూరు బాలికల హైస్కూల్ లో న్యాయ సేవల అధికారి సమస్త ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకా రాణి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో న్యాయవాది పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ డబ్బుతో కానీ ఇతర ప్రయోజనాలను ఎరగా పెట్టి ప్రలావపరుస్తూ అక్రమ రవాణా వ్యాపారం దోపిడి అక్రమ వ్యాపారం బెదిరించి గాని దౌర్జన్యంగా బలవంతంగా ఎత్తుకొని పోవుట చట్టపరంగా నేరమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం మనుషుల క్రమ విక్రయాలు నిషేధమని ప్రతి పౌరులు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని భారతీయ న్యాయ సాహిత చట్టం సెక్షన్ 143 ప్రకారం మానవ అక్రమ రవాణా నేరమని అందుకు పది సంవత్సరాలు జైలు శిక్ష కలదని కోటేశ్వరరావు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎం అయ్యప్ప షేక్ జమీర్ న్యాయవాదులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్,పీసీసీ చీఫ్ ల భేటీ

- **జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం**
- **సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**
- **పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ**



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరా జన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించా లని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

## అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి..

- **జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బురకా బాలాజీ.**

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక ముస్తాఖాన్ పేట, నివాసి బురకా బాలాజీ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆమోదించిన ప్లాన్ అతిక్రమించి, ముస్తా ఖాన్ పేటలో అనధికారికంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ఆ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.125 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో భవన నిర్మాణం కోసం జి ప్లస్ టు భవనానికి అనుమతి పొందినట్టు, కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన అనుమతిని అతిక్రమించి జి ప్లస్ ఫోర్ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు అధికారులు జి ప్లస్ టు అంతస్థుల కోసం మాత్రమే అనుమతి మంజూరు చేశారని తెలిపారు. కానీ నగరపాలక సంస్థ అధికారుల ఆదేశాలను అతిక్రమించి, జి ప్లస్ ఫోర్ అంతస్తులను అక్కడ నిర్మించారన్నారు. ప్లాన్ ప్రకారం సెట్ బ్యాక్ లను కూడా వదిలిపెట్టలేదని, ఈ ఆక్రమ నిర్మాణంపై, పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వ విధానాలను ఉల్లంఘించి సదరు అక్రమ నిర్మాణంలోనికి వెళ్ళేందుకు వీలుగా ఒక రాంపు నిర్మించారని కూడా ఆవేదన వ్యక్తం చేశారు. జి ప్లస్ 2 అంతస్తులకు మత్రమే పొందిన అనుమతిని అతిక్రమించి, జి ప్లస్ ఫోర్ అంతస్తులను నిర్మించిన విషయాన్ని పరిశీలించి, ఈ అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, బురకా బాలాజీ, కరుణశ్రీ లు ఇన్చార్జి కలెక్టర్ ని కోరారు.

## ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి: ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరిన మంత్రి నారా లోకేశ్

**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరారు. సింగపూర్‌లో ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఐటీతో పాటు డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని, జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఇటీవలే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు. జీసీసీలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ విశాఖలో ఉందని, ఏబీమ్ కన్సల్టింగ్ అక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, వ్యయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు.

# ముగిసిన సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

● రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు - వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై చర్చలు



**సింగపూర్/అమరావతి,కలంకౌంటర్ :** ఏపీ సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ పర్యటన ముగిసింది. సీఎంకు అక్కడి తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. చంద్రబాబు బుధవారం అర్ధరాత్రి హైదరాబాద్ మీదుగా అమరావతికి చేరుకోనున్నారు. నాలుగు రోజుల పర్యటనలో వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, వివిధ శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే.

**పెట్టుబడుల్లో ఏపీకి ప్రాధాన్యత :** తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీ ఇచ్చారు. సింగపూర్ పర్యటనలో భాగంగా నాలుగో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమ్‌సెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్‌షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని వారికి వివరించారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్స్‌లు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్‌లేతో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై చర్చించారు. ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని ఎస్ఎంబీసీ ప్రతినిధులు ప్రకటించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీలో అనుకూలత ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సింగపూర్ పర్యటనలో మూడోరోజు ఆ దేశ పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. 'ఐటీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రాంతం. టీసీఎస్, కాగ్నిజెంట్ సహా పలు దిగ్గజ సంస్థలు విశాఖ నుంచి కార్యకలాపాలు ప్రారంభించబోతున్నాయి. త్వరలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. అమరావతిలో దేశంలోనే మొదటి క్వాంటమ్ వ్యాలీని 2026 జనవరిలో ప్రారంభిస్తున్నాం. పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ కోసం 20కి పైగా పాలసీలు ప్రకటించామని చంద్రబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక అనుకూల విధానాలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సమావేశంలో 41 కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఇందులో మంత్రులు లోకేశ్, నారాయణ, టీజీ భరత్ పాల్గొన్నారు.

**స్వర్ణాంధ్రప్రదేశ్-2047 :** సింగపూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్-2047గా రూపొందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని సీఐఐ ఏపీ ఛైర్మన్ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఏపీ- సింగపూర్ బిజినెస్ ఫోరం, సీఐఐ భాగస్వామ్య సమిట్ రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. సీఐఐ, ఏపీ ప్రభుత్వ సహకారంతో విడుదల చేసిన స్వర్ణాంధ్రప్రదేశ్ టాస్క్‌ఫోర్స్ నివేదిక ఏపీని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే సమగ్ర రోడ్ మ్యాప్‌ను అందిస్తుందన్నారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం, పర్యాటకం, పునరుత్పాదక ఇంధనం వంటి కీలక రంగాల్లో వ్యూహాలను ప్రతిపాదిస్తుందని తెలిపారు.

**భాగస్వామ్య సమిట్‌కు ఆహ్వానం :** ఏపీని భారత ఆర్థిక వృద్ధిలో ముందుండే రాష్ట్రంగా నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సింగపూర్‌లో సీఐఐకి 1994 నుంచి కార్యాలయం ఉందన్నారు. భారత- సింగపూర్ ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి సంబంధిత వాటాదారులతో కలిసి పని చేస్తోందని తెలిపారు. డిజిటల్ ఎకానమీ, ఏఐ, క్వాంటమ్ ఇన్నోవేషన్లలో రెండు ప్రాంతాల మధ్య గొప్ప సమన్వయం ఉందని పేర్కొన్నారు. సింగపూర్ పెట్టుబడిదారులు, టెక్నాలజిస్టులను ఏపీతో భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ భాగస్వామ్య సమిట్‌కు అందర్నీ ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.

**పారిశ్రామిక అనుకూల పాలసీలపై అవగాహన :** వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీలపై అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు ప్రకటించారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. సింగపూర్?లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చా: సీఎం చంద్రబాబు..** సింగపూర్?లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజు కూడా చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు

# సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

## -ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు





**సింగపూర్, కలంకౌంటర్ :** పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.

**నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు..** మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ము ఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా..** మొత్తం పర్యటనలో సింగపూర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన అత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# పేదరిక నిర్మూలనకే పీ4..సీఎం నిర్దేశించిన లక్ష్యసాధనకు కృషి

● పీ4 విధానంపై సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**నిడదవోలు,అమరావతి, కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించిన లక్ష్య సాధన కోసం కృషి చేసి నిడదవోలు నియోజకవర్గంలో పీ4 విధానాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.బుధవారం నిడదవోలు సమీపంలోని సమిశ్రగూడెం ఎంపీడీవో కార్యాలయంలో పీ4 విధానంపై అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయాన్ని మంత్రి దుర్గేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అధికారుల పనితీరు బాగుందని ప్రశంసించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా చేరవేయాలన్న సత్సంకల్పంతో పాలన వ్యవస్థను ఆకస్మిక తనిఖీ చేసిన ట్లు తెలిపారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులను ఎంత మేర అనుసంధానించారన్న అంశంపై సమీక్షించామన్నారు. ఈ క్రమంలో నిడదవోలు నియోజకవర్గంలో 192 మార్గదర్శులు ముందుకు వచ్చారని, ఒక్క నిడదవోలు రూరల్ మండలంలోనే 2137 బంగారు కుటుంబాలు గుర్తించామని మంత్రి దుర్గేష్ వివరించారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గంలో మరింత మంది మార్గదర్శులను, బంగారు కుటుంబాలను గుర్తించి, అనుసంధా నించి ఆగస్టు 8వ తేదీన పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ఒక సమావేశం నిర్వహించి వారి అవసరాలు తెలుసుకొని పరిష్కరించేలా కార్యాచరణ తయారు చేస్తామన్నారు. పేదరిక నిర్మూలన కోసం ఎవరైనా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవచ్చని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 విజన్ ప్రణాళికలో భాగంగా సమూలంగా, శాశ్వతంగా పేదరికం నిర్మూలించాలన్న బలమైన లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్ నర్ షిప్ (పీ4) విధానానికి సంకల్పించారని తెలిపారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులు అనే విధానంతో సమాజంలో పేదరికాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపించి పేదరికం లేకుండా చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ఎప్పటికప్పుడు పీ4 విధానంపై సీఎం చంద్రబాబునా యుడు సమీక్షించి తమకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు భాగస్వాములై సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఎంత మంది బంగారు కుటుంబాలను గుర్తించామో తెలుసుకొని వాటి సంఖ్య మరింత పెంచాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రస్తుతం నిర్దేశించిన ప్రామాణికాల ప్రకారం మరిన్ని బంగారు కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి..ఎమ్మెల్యే ఇంటూరి

● ప్రజల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం





**కందుకూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ప్రజలకు అందుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు...కందుకూరు పట్టణమలోని 15వ వార్డు పోతురాజు మిట్ట ఇస్లాంపేట ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.వార్డు లోని ప్రతి ఇంటికి తిరుగుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు... కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని తెలిపారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రగతి మీ బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు యువ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వంలో అమ్మఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారన్నారు..కానీ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి తల్లి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి అని తెలిపారు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగుల హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే పోతురాజు మిట్ట దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, వార్డు నాయకులు షేక్ సలాం, భాష, అబ్దుల్ రెహమాన్, రఫీ, గౌస్ బాషా, సుభాని, రసూల్ పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, షేక్ గౌస్ బాషా, షేక్ రూబీ, ఫిరోజ్, కల్లూరి శైలజ, మోసంగి ప్రసాద్, భవనాసి వెంకటేశ్వర్లు, కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్ బాబు, చక్కా కేశవ, షేక్ జియవుద్దీన్, మూసా, ఖాదర్ బాషా, భవనాసి వెంకటేశ్వర్లు గుమ్మ శివ అత్తంటి శివకృష్ణ మచ్చు మనోహర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# పదవీ విరమణ పొందిన పోర్టు గాయకుడు ఫణి భూషణ్ కు సత్కారం



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** జాతీయ స్థాయి మేజర్ పోర్టుల పోటీల్లో ఆరు సార్లు బంగారు పతకాలు సాధించిన ప్రముఖ గాయకుడు ఫణి భూషణ్ పదవీ విరమణ పొందిన సందర్భంగా యాజమాన్యం ఆయన ను ఘనంగా సత్కరించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ జయరాం దాస్ ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి, ఆయన సేవలను ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోర్టు సహాయ ఇంజనీరులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, జే ఈ సత్యానంద్ , అధికారులు డీయ%శీ% నాయుడు, డి వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా నిరోధం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం

● విమెన్ ప్రొటెక్షన్ విభాగం ఎస్.పి ప్రకటన



**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్రం లో బాలల మహిళల అక్రమ రవాణా నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా సి.ఐ.డి. అలాగే పోలీస్ శాఖ తీవ్రంగా కృషి చేస్తోందని, ముఖ్యంగా అడిషనల్ డి.జి.పి. డా. రవి శంకర్ అయ్యన్నార్ నేతృత్వం లో మానవ అక్రమ రవాణా నిరోధానికి ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, తద్వారా మహిళలు, బాలల అక్రమ రవాణా నిరోధానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందని సి. ఐ. డి. ఉమెన్ ప్రొటెక్షన్ విభాగం రాష్ట్ర అధికారి, ఎస్. పి. ఎన్. శ్రీదేవి రావు, ఐ.పి.యస్. తెలిపారు. బుధవారం, 30 తారీఖున ఆమె సి.ఐ.డి. కేంద్ర కార్యాలయం లో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాట్ సెక్, హెల్ప్ మరియు విముక్తి సంస్థలు సంయుక్తంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్లను (ఎ.హెచ్.టి.యు) నెలకొల్పడం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకం గా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం, అదే విధంగా ట్రాఫికర్ల పై ఉక్కుపాదం మోపేందుకు మానవ అక్రమ రవాణా వ్యతిరేక యూనిట్లను బలోపేతం చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.పి. తో బాటు సి. ఐ. డి. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సి.ఐ. టి.ఎక్స్. అజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎం. డి. సాహిరా, సబ్ ఇన్స్పెక్టర్ జే. లక్ష్మి, హెల్ప్ సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామ్మోహన్, ప్రాజెక్ట్ మేనేజర్ వి. భాస్కర్ రావు, విముక్తి నాయకురాలు మెహరున్నీసా పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి జి ప్లస్ త్రీ ఇళ్లను అందజేయడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం

● తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, కార్పొరేటర్లు, మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, లోగిశెట్టివెంకటస్వామి, పి. వి. ఫణి కుమార్, బొడ్డు శ్రీనివాస్, రాజులపాటి నాగబాబు, నాగుల్ మీర తదితరులు మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ ఈనెల ఒకటో తేదీన శాంక్షన్ అయిన ప్రతి ఒక్కరికి స్పౌజ్ పెన్షన్లు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మచిలీపట్నంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పశు సంచారం రోడ్లమీద తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉంది అన్నారు. 50 ఎకరాల స్థలం పశువుల కోసం మంత్రి కొల్లు రవీంద్ర కేటాయించడం జరిగిందని, ఇకనుంచి రోడ్లపై పశువులు సంచరించితే ఆ పశువులను బంధించడం జరుగుతుందని గోపీచంద్ తెలిపారు. పవిత్రమైన ఆవులు రోడ్లమీద తిరుగుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు తింటూ అనారోగ్య పాలవడం చూస్తుంటే చాలా బాధనిపిస్తోందని అన్నారు. యజమానులు రోడ్లమీద పశువులు తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గోపీచంద్ పశువుల యజమానులను కోరారు. బంధించిన పశువులకు అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, దాతల సహకారంతో వాటి పోషణ కూడా చేయడం జరుగుతుంది అన్నారు. కార్పొరేటర్లు మర కాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము మీడియాతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి జి ప్లస్ త్రీ ఇళ్లను అందజేయడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన జి ప్లస్ త్రీ ఇళ్లను వైసిపి వారు ఇవ్వకుండా ఐదు సంవత్సరాలు పాడు పెట్టినందున పాడైపోయి ఉన్నందున మంత్రి కొల్లు రవీంద్ర అన్ని పరిశీలించి, అన్ని సౌకర్యాలు కల్పించి ఆ ఇళ్ళను అర్హులైన వారందరికీ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారని, దానిపై వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తూ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. కొన్ని జి ప్లస్ త్రీ ఇల్లు గత వైసిపి పాలనలో వైసిపి వారు వారి ఇష్టం వచ్చినట్లు ఇచ్చివేసినారని అర్హులైన వారు ఆ ఇళ్లలో ఉండకుండా ఉండుట చేత వారిని ఖాళీ చేయించి అర్హులైన వారికి ఇవ్వడం కోసమే మంత్రి కొల్లు రవీంద్ర ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ అధికార వైసీపీ కార్పొరేటర్లు ప్రభుత్వం మారిన వెంటనే కౌన్సిల్ సమావేశాలు కూడా సరిగా నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్న మాట వాస్తవం కాదా అన్నారు. వైసిపి కార్పొరేటర్లు అభివృద్ధికి అడ్డుపడే విధంగా కనీసం మున్సిపాలిటీలో బడ్జెట్ సమావేశాలు కూడా నిర్వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం హైకోర్టు కౌన్సిల్ ఎజెండాలో పెట్టి చర్చించి సరైన నిర్ణయం తీసుకోమని ఐదు నెలలు కావస్తున్నా కౌన్సిల్ సమావేశం సరిగా నిర్వహించకుండా ఉండడం ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. అభివృద్ధికి వైసిపి కార్పొరేటర్లు అడ్డు పడకూడదు అని ఫణి కుమార్ హితవు పలికారు.

# సేవకు చిరునామా బెరాకా సత్యనారాయణ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బెరాకా మినిస్ట్రీస్ ఫౌండర్ బి.సత్యనారాయణ ప్రథమ వర్ధంతి బుధవారం బెరాకా మినిస్ట్రీస్ ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 45 సంవత్సరాలు కృష్ణా జిల్లా వ్యాప్తంగా అనేక క్రైస్తవ మహాసభలు నిర్వహించి క్రైస్తవుల గౌరవాన్ని ఔనత్యాన్ని పెంచిన మహనీయుడు బి. సత్యనారాయణ అని పలు వక్తలు అన్నారు. బెరాకా మినిస్ట్రీస్ పేరుతో అనాధ పిల్లలకు స్కూలు హాస్టల్ ఏర్పాటు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి సత్యనారాయణ అని అన్నారు. ఎందరో నిరుపేదలకు వివాహలు జరిపించి వారి జీవితాలకు సహాయ సత్కారాలు అందించడంలో సత్యనారాయణ స్ఫూర్తి అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. బెరాకా సత్యనారాయణ స్ఫూర్తితో వారి కుమారుడు కిరణ్ పాల్ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ఎన్నో పేద కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఇతర జిల్లాల నుండి పలువురు దైవ సేవకులు మచిలీపట్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, జనసేన పార్టీ నాయకులు మాదివాడ రాము, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష, కాళీ బేకరీ అధినేత పలయినప్ప కోటి, ఫాదర్ దానియల, సత్యనారాయణ సభ్యులు పాల్గొన్నారు. అమెరికా నుండి వచ్చిన సత్యనారాయణ మనుమరాలు ప్రసంగం పలువురిని కంటతడి పెట్టించింది.

# మచిలీపట్నం లోని కృష్ణా విశ్వవిద్యాలయం లో జరిగిన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మానవ అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండి గ్రామీణ ప్రజలను కూడా చైతన్యపరచాలని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం లోని కృష్ణా విశ్వవిద్యాలయం లో జరిగిన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా చైర్పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరమని, దీనిపై అందరూ అవగాహన పెంపొందించుకొని, ఈ దోపిడీని అంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదైనా సంఘటన జరిగాక స్పందించడం కంటే ముందుగానే దాని గురించి తెలుసుకొని జాగ్రత్త పడితే చాలా మంచిదన్నారు. చదువు పూర్తి చేసుకొని కళాశాల నుండి బయటకు వచ్చాక తెలియని వారు మన చుట్టూ ఉంటూ ఎలా ఏం చేస్తారో తెలియదన్నారు. అమ్మాయిలు, మహిళలే కాదు యువకులు, వలస కూలీలు కూడా అక్రమ రవాణా బారిన పడుతున్నారన్నారు.. సమాజంలో కేవలం లైంగిక అవసరాలకే కాదు మానవ అవయవాలు కూడా అక్రమ రవాణా జరుగుతోందన్నారు ముఖ్యంగా గ్రామాలలో ఎక్కువగా ఇటువంటి మానవ అక్రమ రవాణా జరుగుతోందన్నారు. తల్లిదండ్రులలో ఎవరో ఒకరు మాత్రమే ఉండడం, దుర్బల కుటుంబాలు అక్రమ రవాణాకు గురవుతుంటాయన్నారు స్మార్ట్ ఫోన్ చాటింగు సందేశాల ద్వారా సులభంగా డబ్బు సంపాదించే క్రమంలో ఉద్యోగాల వేటలో ఫోన్లు వస్తుంటాయని క్లిక్ చేస్తే వారి వలలో పడే అవకాశాలు ఉంటాయన్నారు.ఉద్యోగాల పేరుతో ఇంటర్వ్యూలకు రమ్మంటారు, ఒకసారి వాళ్ళ వారి ఊబిలో చిక్కుకుంటే తిరిగి బయటపడడం చాలా కష్టమన్నారు. ఆన్లైన్లో స్నేహాలు, ఫోటోలు, వీడియోలు పంచుకోవడం తోనే సమస్య మొదలవుతుందన్నారు. సాంకేతిక నైపుణ్యం బాగా తెలిసిన వారే ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసి నియంత్రించాలని చూసిన ప్రజల్లో సరైన అవగాహన లేకపోతే అక్రమ రవాణాను నియంత్రించడం చాలా కష్టమన్నారు. కొన్ని కుటుంబాలలో కొడుకు కూతురు మధ్య వివక్షత ఉండటంతో తల్లిదండ్రులతో గొడవపడి యువతులు బయటకు వచ్చి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు జాగ్రత్తగా ఆలోచించి చేయాలన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళము, తూర్పు గోదావరి విశాఖపట్నం, పల్నాడు జిల్లాల్లో కొంత మానవ అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇందుకు ప్రధాన కారణం గంజాయి వాడకమని దాన్ని తీసుకుంటే ఆలోచన శక్తి కోల్పోతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చురుకుగా ఈగల్ బృందాలను ఏర్పాటు చేసి గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అక్రమ వినియోగాన్ని నియంత్రించేందుకు గట్టిగా చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. తద్వారా నేరాల సంఖ్య అదుపులోకి వచ్చిందన్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున మానవ అక్రమ రవాణాపై అవగాహన రావాలన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు, మానవ అక్రమ రవాణా జరుగుతుంటే ఆ సమాచారం వెంటనే పోలీసులకు ధైర్యంగా తెలియజేయడం చాలా ముఖ్యమన్నారు. ఆ విధంగా చేయడం వలన మరల అటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయన్నారు. ఎవరైనా సమాచారం ఇస్తే వారికి ఎటువంటి శిక్ష ఉండదన్నారు. దానిని పోలీసులు రహస్యంగా కూడా ఉంచుతారన్నారు. పోలీసులు కూడా తమ వంతు బాధ్యతగా మెరుగైన జవాబుదారీతనంతో విధులు నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అక్రమ రవాణా బాధితులకు రక్షణ, నష్టపరిహారం, పునరావాసంతో పాటు తగిన న్యాయం అందించాలని పోలీసులకు సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడే ట్రాఫికర్లకు చట్టపరంగా కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలలో మానవ అక్రమ రవాణా జరగకుండా కొన్ని యూనిట్లు పనిచేస్తున్నాయని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వన్ స్టాప్ సెంటర్ నడుస్తోందని అక్కడ మహిళలకు ఆశ్రయము గాని కౌన్సిలింగ్ గాని వైద్య పరంగా గాని న్యాయపరంగా గాని ఎలాంటి అవసరమైన సహాయం చేసేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. ఏమైనా అవసరమైతే మహిళా హెల్ప్ లైన్ నంబర్లు 181, 112 సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అదనపు ఎస్పీ వి నాయుడు, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఉష ,రెక్టారు బసవేశ్వర రావు, విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలు రావూరి సూయజ్ పాల్గొని మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు. తొలుత మానవ అక్రమ రవాణా పై అవగాహన పెంపొందించే గోడపత్రాన్ని మహిళా చైర్పర్సన్ ఆవిష్కరించారు. తదనంతరం చైర్పర్సన్ ను కృష్ణ విశ్వవిద్యాలయం ఉపకులపతి, రిజిస్ట్రార్, రెక్టారు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు, ఐసిడిఎస్ అధికారులు, విశ్వ విద్యాలయం అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతం..

● 'నైసార్' ఉప గ్రహాన్ని నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టిన షార్


● జీఎస్ఎల్వీ-ఎఫ్16 రాకెట్ ప్రయోగాన్ని కుటుంబ సభ్యులతో వీక్షించిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఇస్రో చైర్మన్ డా. వి నారాయణన్ అభినందించారు. ఈ ఉపగ్రహం వాతావరణ పరిస్థితులతో పాటు, సముద్రాల లోతు,మార్పులతో పాటు రక్షణ రంగాలకు కీలకంగా మారనుంది. ఈ రాకెట్ ప్రయోగాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. భారత కీర్తిని ప్రపంచపటంలో ఉన్నత స్థానంలో నిలిపిన శాస్త్రవేత్తల సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్ షి, ఆర్ డి ఓ కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు









# డయాఫ్రమ్ వాల్ పనులు వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి

● గ్యాప్-1 ఈసిఆర్ఎఫ్ పనులు 2026 మర్చికి పూర్తి ●పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష



**అమరావతి,కలంకౌంటర్ :** పోలవరం ప్రాజెక్ట్ , పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేసామన్నారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్ కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్-1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్యాప్-2 ఈసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యూసి మరియు పిపిఏ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతామన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యం కు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ల దగ్గర బ్రిడ్జ్ ల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మంత్రి రామానాయుడు అన్నారు.

# ఎంఎస్ఎంఈ కార్యక్రమాల పురోగతిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్ష

● ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, సిఎఫ్సీ అమలు, డిజిటల్ సేవల విస్తరణపై దృష్టి



**అమరావతి,కలంకౌంటర్ :** ఎంఎస్ఎంఈ కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని, వాటి లబ్ధి చివరి ప్రయోజనదారుల వరకూ చేరాలన్నదే తమ లక్ష్యం అని ఎంఎస్ఎంఈ, సెర్పీ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పథకాల అమలుపై మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి సాధనాలు రూపొందించాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ప్రత్యేక రంగాలవారీగా అవసరాలను గమనించి నైపుణ్యాలను అందించాలని, సాధారణ పద్ధతులు ఫలితాలు ఇవ్వలేవని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకరరావు, సీఈఓ విశ్వ మనోహరన్ తో పాటు పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈడీసీ అధికారులు పాల్గొన్నారు. ఎంఎస్ఈ-సిడిపి పథకం కింద ఏర్పాటు చేస్తున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ల (సీఎఫ్సీలు) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అమలులో ఎదురయ్యే అడ్డంకులను తక్షణమే అధిగమించాలని సూచించారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పర్ఫార్మెన్స్ (రాంప్) పథకం అమలులో భాగంగా, జిల్లా కలెక్టర్లు నేరుగా రంగంలోకి దిగాలని మంత్రి పిలుపునిచ్చారు. పథకాలు ఉన్నా, అవి వ్యాపారవేత్తలకు తెలిసినప్పుడే ఉపయోగపడతాయన్నారు. పిఎం విశ్వకర్మ పథకంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గల లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఇ జిపి) అమలు స్థితిగతులను కూడా మంత్రి సమీక్షించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సమాచారం సులభంగా అందించే ఉద్దేశంతో ఏఐ ఆధారిత చాట్బాట్ను రూపొందించాలని మంత్రి ప్రతిపాదించారు. ప్రాథమిక సమాచారం కోసం ఎంటర్ప్రెన్యూర్లు వేచి చూడాల్సిన అవస రం ఉండకూడదన్నారు. చక్కటి డిజిటల్ పరిష్కారంతో వారికి మద్దతు ఇవ్వాలన్నారు. వేగవంతమైన అమలు, బాధ్యత కలిగిన వ్యవస్థ, శాఖల మధ్య సమన్వయం మెరుగుపర్చేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com